ఉమ్మడి వరంగల్
# తరంగాలు
హనుమకొండ - వరంగల్ - జనగామ -మహబూబాబాద్ - భూపాలపల్లి - ములుగు

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460






## అర్హత లేని డ్రైవర్ల చేతిలో విద్యార్థుల ప్రాణాలు

●అదుపుతప్పి చెట్టును ఢీకొన్న స్కూల్ బస్సు
●నిర్లక్ష్యం నీడలో ఆర్యభట్ట పాఠశాల యాజమాన్యం...
●మద్యం మత్తులో తొర్రూర్ ఆర్యభట్ట స్కూల్ బస్సు డ్రైవర్ వీరంగం...
●ప్రాణాపాయం నుండి బయటపడ్డ 30 మంది చిన్నారులు...
●తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వలేదు..పిల్లల్ని ఆసుపత్రికి తీసుకెళ్ళలేదు..
●బస్ డ్రైవర్ ను దాచిపెట్టి హైడ్రామా..
●పిల్లల తల్లిదండ్రులు 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు ...
●ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని తల్లిదండ్రుల ఆవేదన...

2





తరంగాలు /తొర్రూర్: విద్యార్థులతో వెళ్తున్న పాఠశాల బస్సు సోమవారం ఉదయం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొంది. దీంతో బస్సులో ఉన్న విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి.మహబూబాబాద్ జిల్లా తొర్రూరు చీకటాయపాలెం గ్రామం చెర్లపాలెం గోపాలగిరి పిల్లల్ని ఎక్కించుకొని గ్రామం నుండి బయలుదేరిన కొద్ది నిమిషాల్లోనే బస్సు అదుపుతప్పి చెట్ల పొదల్లోకి వెళ్లి చెట్టును ఢీ కొట్టింది.దీంతో అందులో ఉన్న 30 విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి.బస్సు డ్రైవరు మద్య మత్తులో ఉండడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. అయితే విషయం తెలుసుకున్న ఆర్యభట్ట పాఠశాల యాజమాన్యం హైడ్రామాకు తినలేపారు. మద్యం మత్తులో బస్సు

## రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనం ప్రారంభించిన ప్రభుత్వ విప్



తరంగాలు/వేములవాడ:దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి భక్తుడికి శీఘ్ర దర్శనం కలిగేలా సోమవారం బ్రేక్ దర్శనాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను వేదమంత్రాలతో స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు.

## ఐదు గ్రామాలకు అందుబాటులో కంటైనర్ ఆసుపత్రి



●ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టి
●శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

తరంగాలు ప్రతినిధి/ములుగు : ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టి తో ఐదు మారుమూల గ్రామాల కోసం జిల్లా లో రెండవ కంటైనర్ ఆసుపత్రి ( అదనపు ఆరోగ్య ఉపకేంద్రం ) ను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.సోమవారం వాజేడు మండలం ఎడ్జర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటైనర్ ఆసుపత్రి ( అదనపు ఆరోగ్య ఉపకేంద్రం ) ను రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి , గ్రామీణ నీటి సరఫర, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఏ ఎస్పి శివం ఉపాద్యాయ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఏజన్సీ ప్రాంతంలో ఐదు గ్రామాల ప్రజలు నివాసిస్తున్నారని , ఆరోగ్య సమస్యలు వస్తె అనేక ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ప్రత్యేక చొరవ తో జిల్లాలో రెండవ కంటైనర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. మొదటి సారి పోచాపూర్ గ్రామం లో ఏర్పాటు చేశామని అదేవిధంగా ఎడ్జర్లపల్లిలో ఎర్పాటు చేశామని తెలిపారు.ఈ కంటైనర్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స నిమిత్తం నాలుగు బెడ్స్ , మందులు

2



2

## విషపురుగు కుట్టి విద్యార్థినిలు అస్వస్థత

ఎంజీఎంలో చికిత్స పొందుతున్న విద్యార్థినిలు

తరంగాలు /హన్మకొండ ప్రతినిధిహనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ఆదివారం రాత్రి విషపురుగు కాటుకు గురైనారు. వంగర గ్రామానికి చెందిన రామారాపు శరణ్య ఆరవ తరగతి, రంగయ్యపల్లి గ్రామానికి చెందిన ఎలబోయిన మౌనిక ఐదవతరగతిచదువు తున్నారు. ఆదివారం రాత్రి 9 గంటలకు స్టడీ అవర్ పూర్తవుగానే బాత్ రూమ్ కు వెళ్లిన

## స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగస్వాములు కండి

●జీడబ్ల్యూఎంసి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ,మేయర్,హన్మకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు...
●బల్దియా కార్యాలయం నుండి ఎంజీఎం జంక్షన్ వరకు కొనసాగిన అవగాహన ర్యాలీ...
●బల్దియాలో లాంఛనంగా ప్రారంభించిన మంత్రి...

2





వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ పిలుపునిచ్చారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని మునిసిపల్

# అర్హత లేని డ్రైవర్ల చేతిలో విద్యార్థుల ప్రాణాలు




(మొదటి తరువాయి) నడిపిన డ్రైవర్ను దాచిపెట్టి మరొక డ్రైవర్ ను పంపించి తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యార్థులను కూడా ఆస్పత్రికి తీసుకుపోకుండా స్కూల్ వద్దనే ఉంచుకున్నారు. ఈ సంఘటన తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్కసారిగా కంగు తిన్నారు. విద్యార్థులకు ఎలాంటి ప్రాణభయం లేకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. పాఠశాల వద్దకు చేరుకొని యాజమాన్యంతో గొడవకు దిగారు. పిల్లలకు గాయాలయితే కనీసం సమాచారము ఇవ్వకుండా , ఆసుపత్రికి తీసుకెళ్లకుండా స్కూల్ వద్దే ఉంచుకోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. అర్హత లేని డ్రైవర్ల చేతిలో విద్యార్థుల ప్రాణాలు పెట్టి మా పిల్లల ప్రాణాలతో చెలగాడమాడుతున్నారని ఆక్రోషించారు. బస్సు ఫీజు వేలకు వేలు తీసుకుంటూ ఎలాంటి అర్హత లేని వారిని డ్రైవర్లను నియమించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అదేవిధంగా ఒక బస్సుకే రెండు నెంబర్లు వేసి నడిపించడం చూసి తల్లిదండ్రులు ఆశ్చర్యానికి లోనయ్యారు. ఇప్పుడే కాదు గతంలో కూడా రెండు మూడు పర్యాయాలు ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని, అప్పటికి స్కూలు యాజమాన్యం తీరు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్, డీఈవో, కలెక్టర్ సిసి కి ఫోన్ చేయగా అధికారులు స్పందించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని,ఇలాంటి ఘటనలు మరొకసారి పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగస్వాములు కండి




(మొదటి తరువాయి) ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ మేయర్ గుండు సుధారాణి తో కలిసి మంత్రి ముఖ్య అతిథి గా హాజరై లాంఛనం గా ప్రారంభించారు. బల్దియా నుండి ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీనీ మంత్రి ప్రారంభించారు. అంతకు ముందు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులతో కలసి మంత్రి శ్రమదానంలో పాల్గొని చీపుర్లు చేతబూని కార్యాలయ ఆవరణ ను పరిశుభ్రం చేయడమే కాకుండా వన మహోత్సవం లో భాగంగా ప్రధాన కార్యాలయ ముందు భాగం లో మొక్కల్ని నాటి నీరు పోశారు. స్వచ్ఛదన ప్రాధాన్యతను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ర్యాలీ బల్దియా నుండి ఎం జీ ఎం చౌరస్తా వరకు కొనసాగింది అక్కడే సిబ్బంది మానవ హారం గా ఏర్పడి అవగాహన కలిగించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ కరోనా ముగిసిన తర్వాత వయసుతో సంబంధం లేని వ్యాధులు వస్తున్నాయని, కొన్ని సందర్భాల్లో మరణాలు సంభవిస్తున్నాయని, ఆహారం ఆరోగ్యం విషయం లో అవగాహన రాహిత్యం, పరిసరాల పరిశుభ్రం గా లేకపోవడం వల్ల మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వంటి వ్యాధులు సోకి చాలా మంది నిరుపేదలు పెద్ద పెద్ద హాస్పిటల్ లలో అడ్మిట్ కావడం జరుగుతుందని , లక్షల రూపాయలు వెచ్చించి చికిత్స తీసుకునే క్రమం లో అప్పులపాలై బాధపడుతున్నారని జబ్బులు రాకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా వాటిని అరికట్టవచ్చునని అందుకు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పల్లెలు పట్టణాలు పరిశుభ్రం గా ఉండాలని యోచించి ఇట్టి.కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగిందని, సరియైన జాగ్రత్తలు పాటించక పోవడం వల్ల వాతావరణం కలుషితం అవుతుందని చెట్లను పెద్ద సంఖ్య లో నాటడం వల్ల గాలి కలుషితం కాకుండా చూడవచ్చునని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మహమ్మరిని తరిమి కొట్టాలని, గతం లో వివిధ వస్తువులను కొనుగోలు చేయడానికి వెంట చేతి సంచులు తీసుకు వెళ్లే వారమని కానీ అందుకు భిన్నంగా ప్రస్తుతం దుకాణాల్లో ప్లాస్టిక్ సంచలను కొనుగోలు చేసి వస్తువులు తెచ్చుకుంటున్నామని పరోక్షంగా కాలుష్యాన్ని ప్రోత్సహిస్తున్నామని, ప్రత్యామ్నాయంగా జూట్ బట్ట సంచులను వినియోగించి కాలుష్యాన్ని తగ్గించాలని సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ ను విడనాడి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని, స్వచ్ఛందంగా తమ ఇండ్లలో అవలంబిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని పర్యావరణ హితం కోసం వివిధ రకాలను ప్రదర్శించి ర్యాలీ తీయడం జరుగుతుందని పైన ఉన్న సూచనలు అవలంబిస్తే పర్యావరణాన్ని సంరక్షించవచ్చునని భవిష్యత్తు తరాలు కాలుష్యం భారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే ఇప్పటి నుండి కొన్ని జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ ఐదు రోజులు నిర్వహించే కార్యక్రమంలో యువత మహిళలు పెద్ద ఎత్తున స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కార్యక్రమంలో చివరి రోజు అయిన (9 ఆగస్టు) ప్రభుత్వం తరఫున అటవీశాఖ నుండి ప్రత్యేక జీవో జారీ చేస్తామని వనమహోత్సవం కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తో పాటు అన్ని శాఖలను భాగస్వాములను చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా పచ్చని వాతావరణం తీసుకు రావడానికి చర్యలు చేపడతామని తెలిపారు. నగర మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తం గా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మంత్రి వర్యులు వారి స్వీయ అటవీ శాఖకు చెందిన కార్యక్రమాన్ని తొలి సారి కార్పొరేషన్ లో వన మహోత్సవం లో భాగం గా ఏర్పాటు చేసి మొక్కలు నాటడం సంతోషం గా ఉందని, గ్రేటర్ పరిధికి సంబందించి గతం లో పెండింగ్ లో ఉన్న పనులతో పాటు కార్పొరేషన్ ఆవరణ లో గల పరిపాలన భవన నిర్మాణ పనులను వేగవంతం చేస్తారని ఆశిస్తున్నట్లు మేయర్ తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ మాట్లాడుతూ... కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం నగరాలు పల్లెలు పరిశుభ్రం గా ఉండడం కోసమేనని, ముఖ్యమంత్రి ఇటీవల నగరం లో పర్యటించి అభివృద్ధిని సమీక్షించారని ఇంతకు ముందు జరిగిన పనుల పురోగతిని సమీక్షించడానికి రావడం జరిగిందని నగరం లో నిర్మిస్తున్న కాళోజీ కళా క్షేత్రానికి ప్రభుత్వం రూ.40 కోట్లు విడుదల చేస్తుందని మంత్రి తెలిపారని స్మార్ట్ సిటీ పనుల పురోభివృద్ధిని సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి ప్రావిణ్య డాక్టర్ సత్య శారద బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ ఇన్చార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ సిటీ ప్లానర్ శైలజ ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర రాజయ్య హెచ్ ఓ రమేష్ బయలజిస్ట్ మాధవ రెడ్డి డిఎఫ్ఓ శంకర్ లింగం టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# అందుబాటులో కంటైనర్ ఆసుపత్రి



(మొదటి తరువాయి) ఏర్పాటు చేశామని ప్రతి రోజు ఒక ఏఎన్ఎం ఒక ఆశా వర్కర్ విధులు నిర్వర్తిస్తారని, వారానికి రెండు రోజులు డాక్టర్ అందుబాటులోఅందేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెట్పీటీసీ పాయం రమణ, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, మండల ప్రత్యేక అధికారి డిసిఓ సర్దార్ సింగ్, తహశీల్దారు, ఎంపి డి ఓ, ప్రాజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విషపురుగు కుట్టి విద్యార్థినిలు అస్వస్థత



(మొదటి తరువాయి) క్రమంలో ఇద్దరమ్మాయిలను విషపురుగు పుట్టింది. గమనించిన పాఠశాల నర్స్ పిల్లల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. పిల్లలను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం తరలించి చికిత్స అందిస్తున్నారు. పిల్లలకు ఎలాంటి ప్రాణాపాయం లేదని డాక్టర్లు చెప్పడంతో తల్లిదండ్రులు,హాస్టల్ సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు. ఇకముందు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విషపురుగులు హాస్టల్లోకి దూరకుండా తగిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని తల్లిదండ్రులు కోరారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమైనవి




**తరంగాలు న్యూస్ తొర్రూర్.:** పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమైనవని డాక్టర్ శృతి అన్నారు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అమ్మాపురం గ్రామంలో ఐసిడిఎస్ అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ శృతి మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు చాలా శ్రేష్టమైనవని పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటూ తమ పిల్లలకు ఆరోగ్యకరమైన జన్మను ఇవ్వాలని అందుకు సమీపంలో గల అంగన్వాడి సెంటర్లలో లేదా ప్రభుత్వ హెల్త్ సెంటర్లలో సలహాలు సూచనలు తీసుకోవాలని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి గర్భిణీ స్త్రీ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కవిత,సరోజన, అలివేలు,పద్మావతి ఆశా వర్కర్లు ఉపేంద్ర,శ్రీలత,దీపిక మరియు గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.


# జనతా గ్యారేజ్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లు పంపిణీ

**తరంగాలు న్యూస్ మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నందమూరి నగర్ కాలనీలో గల అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలు ఎటువంటి ఇబ్బందులు కలుగవద్దని,మహిళలు కూర్చోవడానికి, తాగునీటి అవసరాల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు జనతా గ్యారేజ్ అధ్యక్షుడు షేక్ అంజద్ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్ మరియకు,గర్భిణీ స్త్రీలకు కూర్చొనేటకు చాపలు,వాటర్ క్యాన్ లు తన జనతా గ్యారేజ్ బృందం సభ్యులు షేక్ ముబిన్, ఎండీ .యాకుబ్ కలిపి పంపిణి చేశారు.



# ఆపదలో అండగా సీఎం సహాయనిధి

**ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన జి.రేణుకా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్మిడి రాజిరెడ్డి ఎమ్మెల్యే దృషికి తీసుకురావడంతో బాధితులకి ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా 2,00,000(రెండు లక్ష రూపాయల)విలువ గల చెక్కును వారి కుటుంబ సభ్యులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు.ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డిగ్రామ శాఖ అధ్యక్షుడు చిరుబోయిన రాజు,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ జిల్లా నాయకులు పోశాల వెంకన్నగౌడ్,మహమ్మద్ చోటు వలి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య,సాయికుమార్ యూత్ నాయకులు రాకేష్ యాదవ్,నిఖిల్, చిటూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కంటి ఆసుపత్రిలో ఐ బ్యాంక్ ఏర్పాటుకు చర్యలు

- ప్రభుత్వ కంటి ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీచేసిన మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ సత్య శారదా...
- మంత్రి తనిఖీ సమయంలో ఆస్పత్రిలో డాక్టర్, ఇద్దరు సిబ్బంది లేకపోవడంతో అసహనం వ్యక్తం చేసిన మంత్రి
- డ్యూటీ టైంలో విధుల్లో లేని వారిపైన చర్యలు తీసుకోవాలి..
- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖమాత్యులు కొండ సురేఖ...






**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు:**ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఐ బ్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకొంటామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖమాత్యులు కొండ సురేఖ పేర్కొన్నారు.వరంగల్ నగరంలోని ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిని సోమవారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖమాత్యులు కొండ సురేఖ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తో కలసి ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి, పేషంట్ల తో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలపై ఏమైనా ఇబ్బందులుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అలాంటప్పుడే వాటిని సులభంగా పరిష్కరించవచ్చునని మంత్రి అన్నారు. ఫార్మసీ స్టాక్ గదిలో ఔషధ వివరాలు పరిశీలించిన మంత్రి ప్రభుత్వం ఆసుపత్రిలో. అవసరమైన అన్ని రకాల మందులను అందిస్తున్నదని, కాబట్టి ఎక్కడైనా సమన్వయ లోపం వల్ల మందులు సరైన సమయానికి పేషెంట్లకు అందుతున్నాయా లేవా అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఔశదం ఈ ఔషధీ ప్రకారం పేషంట్లకు అందజేయాలని అన్నారు.మంత్రి తనిఖీ సమయంలో ఆస్పత్రిలో డాక్టర్, ఇద్దరు సిబ్బంది లేకపోవడంతో అసహనం వ్యక్తం చేసిన మంత్రి డ్యూటీ టైంలో విధుల్లో లేని వారితోపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు.డాక్టర్లు అందుబాటులో ఉండి సమయపాలన పాటిస్తూ ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో మర్యాదగా మెలగాలన్నారు.అనంతరం వైద్యుల, సిబ్బంది హాజరు పట్టిక, బయోమెట్రిక్ అటెండన్స్ ను మంత్రి పరిశీలించారు. పేషెంట్లు ఇబ్బంది పడకుండా వైద్యులు డ్యూటీ సమయంలో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఆసుపత్రి మొదటి అంతస్తు పరిశీలించి,ఖాళీగా ఉంచకుండా రోగులకు వైద్య సేవలు అందించుటకు వినియోగించాలని మంత్రి ఆదేశించారు.ఆసుపత్రిలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని, వారానికొకసారి కలెక్టర్ కంప్లైంట్ బాక్స్ లో అందిన ఫిర్యాదులపై చర్య తీసుకోవాలని మంత్రి తెలిపారు.ఆసుపత్రి ఆవరణమొత్తం తిరిగి పరిశీలించారు. ఆసుపత్రిలో ఎక్కడ చూసినా అపరిశుభ్రంగా ఉందని ఆసుపత్రి నీ ప్రతిరోజు శుభ్రం చేయాలి అన్నారు.ఆసుపత్రి పరిసర ప్రాంతాలన్నీ పిచ్చి మొక్కలతో నిండి విష సర్పాలు తిరగే అవకాశం ఉందని ఆసుపత్రి ప్రాంగణం శుభ్రంగా ఉంచాలని, పాత భవనమైనందున వెంటనే ఆసుపత్రి మరమ్మతులు, కలరింగ్ కు కలెక్టర్ కు ప్రతిపాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు.రోగులకు అందించే వంటి గదిలో సక్రమంగా వంటి చేయడం లేదని గమనించిన మంత్రి ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ కు అప్పుజెప్పాలని కలెక్టర్ కు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రభుత్వ కంటి ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకొంటామని అన్నారు. కంటి ఆసుపత్రి లో ఐ బ్యాంక్ ఏర్పాటు కు ప్రతిపాదించాలని అధికారులను సూచించారు. సాంకేతిక పరికరాలు, డాక్టర్ల, అసోసియేట్ ప్రొఫెసర్ల కొరతను తీర్చుటకు ఉన్నత అధికారుల దృష్టికి నివేదించాలని కలెక్టర్ ను కోరారు.ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలని

# తహశీల్దార్ కు వినతిపత్రం



**తరంగాలు/తొర్రూర్ :**బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈరోజు తొర్రూరు లో బీజేపీ ఎస్సీ మోర్చా ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ గార్కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ ప్రకారం అధిక నిధులు కేటాయించాలని, ఎస్సీ ఉప కులాలైన మాల మరియు మాదిగ కార్పొరేషన్లకు సం"నికి 750కోట్లు కేటాయించాలని , అంబేద్కర్ అభయహస్తం కింద ప్రతీ కుటుంబానికి 12లక్షల ఆర్థిక సహాయం అందించాలని,ప్రతీ ఎస్సీ కుటుంబానికి శాశ్వత ఇళ్లు నిర్మాణానికి 5లక్షల ఆర్థిక సహాయం అందించాలని, ఎస్సీ యువత కు స్వయం ఉపాధి కై సబ్సిడీ రుణాలకు సం"నికి 1000కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది అని, సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఎస్సీ,ఎస్టీ,బీసీ, నిరుద్యోగ,రైతు , మహిళా డిక్లరేషన్లు ప్రకటించి తీరా గద్దెనెక్కి డిక్లరేషన్లను డైవర్ట్ చేస్తూ అన్ని వర్గాలను మోసం చేస్తున్నారు అని తెలిపారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో రేవంత్ సర్కారు కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.హామీల అమలు పై బీజేపీ ప్రజలతో కలిసి పోరాటం సాగిస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, కిన్నెర యాదగిరి,మూల శేఖర్,గట్టు రాంబాబు,గంధం రాజు, గట్ల భరత్,రాయపురం రాజకుమార్,ఛలపతీ రాజ్,నడిగడ్డ సందీప్, శీలం శ్రీనాథ్,నూకల నవీన్,తాటి జగదీష్,కుమ్మరికుంట్ల శివ, భూక్యా నాగేష్,కె.రాంమ్మూర్తి,బబ్లూ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రతతోనే

# సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజల భాగస్వామ్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజం**

**వరంగల్ జెడ్పి సీఈవో రామిరెడ్డి**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**వర్ష భావ పరిస్థితుల దృష్ట్యా తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న మలేరియా, డెంగ్యూ మొదలగు వ్యాధుల నుండి ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుండి ఈనెల తొమ్మిదో తారీఖు వరకు ఐదు రోజులపాటు స్వచ్ఛదనం-పచ్చదనం అనే కార్యక్రమం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తుందని వరంగల్ జెడ్పి సీఈవో రామిరెడ్డి వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ అన్నారు. సోమవారం మండలంలోని చెన్నారం వరంగల్ జెడ్పి సీఈవో రామిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఉప్పరపల్లి,ఇల్లంద దిటిపల్లి,గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుటకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు తాసిల్దార్ విజయ సాగర్,ఎంపీఈఓ ధనలక్ష్మి,ఏపీఎం వీర్ల వేణు ,ఏపీఓ నాగేష్సిసి గోలి కొమురయ్య,స్వామి, రమేష్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రామారావు, సహజ, దేవేందర్ వివో ప్రతినిధులు దాడి భవాని కట్టా రజిత వివోఏలు,ఆశ,అంగన్వాడీ కార్యకర్తలు,ఏఎన్ఎంలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శ



తరంగాలు/దుగ్గొండి:దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుసాని బుచ్చయ్య,సింగనబోయిన హారిక, చిలువేరు సాంబయ్య ఇటీవల మృతి విషయం తెలుసుకున్న నరసన్నపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛధనం-పచ్చధనం కార్యక్రమంలో

# ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి





తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:మానవ మనుగడకు పర్యావరణమే కీలకమని,పర్యావరణాన్ని కాపాడుకోవడానికి స్వచ్ఛధనం - పచ్చధనం దోహదపడుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 రోజుల స్వచ్ఛధనం - పచ్చధనం కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోమవారం నుండి 9వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో చెత్తను తొలగించి, మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అధికారులు సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు.ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ప్లాస్టిక్ వాడకంతో వచ్చే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు.పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు.ప్రజా ప్రతినిధులతో పాటు, యువజన స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు.వన మహోత్సవం ద్వారా ఖాళీ స్థలంలో మొక్కలు నాటాలన్నారు.మానవ మనుగడకు పర్యావరణమే కీలకమని, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి స్వచ్ఛధనం-పచ్చధనం దోహద పడుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కావాల్సిన మందులు ప్రజలకు అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు వెంకన్న గౌడ్,వర్ధన్నపేట ఎంపీడీవో,స్పెషల్ ఆఫీసర్, గ్రామపంచాయతీ సెక్రటరీ స్థానిక ప్రజా ప్రతినిధులు తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని భారతీయ నాటక కళా సమితి ప్రాంగణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట శాసనసభ్యులు,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చెట్లను నాటారు.మున్సిపల్ చైర్మన్ అంగోత్ అరుణ,కమిషనర్ ఇ.జోనా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ 5 రోజుల కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రజలతో మమేకమై ప్రజలకు అవగాహన కలిగిస్తూ ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటాలని,నాటిన ప్రతి చెట్టును పరిరక్షించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంగోత్ అరుణ, మున్సిపల్ కమిషనర్ జోన,ఎమ్మార్వో విజయ్ సాగర్, కౌన్సిలర్లు సుధీర్, రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు సురేష్,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ఎండి చోటే,డిఎంసి ఏడిఎంసి,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, మహిళ సంఘాలు, అంగన్వాడి ఆశావర్కర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి





తరంగాలు ప్రతినిధి/నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డులో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే మంత్రి చేతుల మీదుగా మెడికల్ కళాశాలను ప్రారంభిస్తామన్నారు.ఈ విద్య సంవత్సరం వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి క్లాసులు ప్రారంభిస్తామని అన్నారు. అదేవిధంగా వైద్య బృందంతో కలిసి కాలేజీ మొత్తం తిరుగుతూ అన్ని భవనాలను మరియు వైద్య పరికరాలను పరిశీలించారు. త్వరలోనే వైద్య కళాశాలను (ఆసుపత్రి )ప్రారంభించి ప్రజలందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో వైద్య బృందం మరియు కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ,మండల, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



బాల వికాస ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:
ఆగస్టు:వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాలవికాస కో ఆర్డినేటర్ పిట్టల రాణి సూచించారు. సోమవారం మండలంలోని దివిటిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ ఆసుపత్రి వారి సహకారంతో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మెగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వివిధ రకాల వైద్య పరీక్షలు చేసుకొని సంబంధిత మందులను ఉచితంగా పొందారు.అనంతరం కో ఆర్డినేటర్ రాణి మాట్లాడుతూ సామాజిక స్పృహతో గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సదుద్దేశ్యంతో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. సుమారు గ్రామంలో 150 మందికి పైగా వైద్య పరీక్షలు చేసుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాలవికాస కో ఆర్డినేటర్ ఫాతిమా,వైద్యులు, సిబ్బంది,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.


6th August
జన్మదిన శుభాకాంక్షలు
గడ్డం ఆరుష్ గౌడ్
Happy Birthday
Arush Goud
నాన్నమ్మ ప్రేమతో